

# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

సోమవారం 09-3-2026 | పేజీలు : 7

వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మార్చి 08:వెల్దుర్తి పట్టణంలో ఓవర్ స్పీడ్‌గా దూసుకెళ్లిన బైకుల కారణంగా ఒక యువతి ఆసుపత్రి పాలయింది. మరొక అమాయక ప్రాణాన్ని బలి తీసుకుంది. కానీ ప్రశ్న మాత్రం అదే ఇంకెన్ని ప్రాణాలు పోయాక కట్టడి? గ్రామ రోడ్లు స్టంట్‌ల కోసం కావు,అక్కడ పిల్లలు, వృద్ధులు, సాధారణ ప్రజలు నడుస్తున్నారు.ఓవర్ స్పీడ్‌గా దూసుకెళ్లి హీరోలా ఫీల్ అయ్యే వారు,,,

6 లో..



# వేగం కాదు... ప్రాణం ముఖ్యం

- తల్లిదండ్రులారాపిల్లలపై ప్రేమ చూపించాలి
- కానీ ప్రాణాలకు ప్రమాదం కలిగించే స్వేచ్ఛ కాదు
- -బైక్ ఇవ్వడం గొప్ప విషయం కాదు
- బాధ్యత నేర్పించడం గొప్ప విషయం



## 50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ఎక్కడ

- రంగు రంగుల బ్రోచర్లతో ప్రజలకు మోసం చేస్తున్న 'లోటస్ ప్రాజెక్ట్'పై ఆరోపణలు

నారాయణఖేడ్ మర్చ్ 8( ప్రజా జ్యోత):

నారాయణఖేడ్ పరిసర ప్రాంతాల్లో "50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్ట్" పేరుతో ప్రచారం చేస్తున్న లోటస్ ప్రాజెక్ట్ యాజమాన్యంపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మిగతా 5లో...

## వేసవి కాలంలో పుచ్చకాయ తప్పక తినాల్సిందే..

చర్మం నుంచి గుండె వరకు అద్భుత ప్రయోజనాలు



4 లో..

కల్హేర్. 8.మార్చి. ప్రజా జ్యోతిః

సంగారెడ్డి జిల్లా లోని పుచ్చకాయ.. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎంతో ఇష్టమైన పండు. ఇది వేసవిలో అత్యంత ప్రసిద్ధమైన పండు, దీనిలో 92% నీరు ఉంటుంది. కాబట్టి డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. అలాగే తక్కువ కేలరీలు (100 గ్రాములకు సుమారు 30 కేలరీలు మాత్రమే) ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి చాలా మంచిది. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుండడంతో ఆహారంలో భాగం చేసుకుంటున్నారు.

## రైతు ఆదాయం రెట్టింపు చెయ్యాలనేదే ప్రధాని మోడీ లక్ష్యం

- రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్న కేవీకే
- దళారీ వ్యవస్థ నిర్మూలనకు 7 వేల కోట్లతో 10వేల ఎఫ్‌పిఓలు
- కేంద్ర మంత్రి బండి సంజయ్






కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 8ః

సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడంలో కృషి విజ్ఞాన కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహంలను ఆదివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ప్రారంభించారు.ముందుగా మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జీవ నియంత్రణ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్‌ను ప్రారంభించి అక్కడి పరికరాల పనితీరు, రైతులకు అందిస్తున్న సేవల గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు.

3 లో..

## జీవిత బీమా చేయించుకుంటే కుటుంబానికి ధీమా ఆసరాగా ఉంటుంది

**- శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్ .ఈడి శ్రీనివాస్ రెడ్డి**



**కల్హే ర్. 8.మార్చి. ప్రజా జ్యోతిః**
జీవిత బీమా కుటుంబానికి ఎంతో ధీమా మరియు ఆర్థిక భద్రత కుటుంబానికి కల్పిస్తుందని శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఈడి) అన్నారు. ఆయన ఆదివారం శ్రీరామ్ లైఫ్ భీమా చెక్కును డిప్యూటీ జనరల్ మేనేజర్ నరేందర్ తో కలిసి కల్హేర్ మండల్ క్రిష్టాపూర్ లో అందజేశారు. ఆయన మాట్లాడుతూ... గత సంవత్సరం కల్హేర్ మండలం క్రిష్టాపూర్ గ్రామానికి చెందిన దాడే ఎల్లయ్య శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్లో 66000 ప్రీమియంతో పాలసీ తీసుకోగా రెండు సంవత్సరం లో అతడు అకస్మాత్తుగా మరణించగా అతనికి రావలసిన మొత్తాన్ని అతని భార్య దాడే జన బాయి కి 6,88,872/- రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎం విజయ్ కుమార్, సర్పంచ్ శశికళ.మాజీ జడ్పీటీసీ నరసింహా రెడ్డి, సిర్గాపూర్ మాజీ జెడ్పిటిసి రాఘవరెడ్డి,మాజీ సర్పంచులు కిష్టారెడ్డి,బెత్తయ్య, దాడే సాయిలు,అసిస్టెంట్ మేనేజర్ బైండ్ల అశోక్, ఎన్,ప్రకాష్,చంద్రశేఖర్ రెడ్డి,సంజీవులు,భూమేష్, రోషన్, వారి కుటుంబ సభ్యులు జీవిత బీమా పాలసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి జీవితాల్లో వెలుగు నింపేదే విద్య
## విద్యార్థి కళ వెలికి తీయడమే ఈ తక్షిల 4వ వార్షికోత్సవం

**గొప్పతనం కరస్పాండెంట్ శరత్ కుమార్**





**నారాయణఖేడ్ మార్చి 8 (ప్రజా జ్యోతి ):**
సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జూజాల్పూర్ గ్రామ సమీపంలో ని ఈ తక్షిల విద్యాలయం 4వ వార్షికోత్సవానికి నేడే జరుపుకోవడానికి ఈ తక్షిల విద్యాలయ ప్రాంగణం సర్వం సిద్ధమైందని ఆదివారం ఈ తక్షిల విద్యాలయం కరస్పాండెంట్ శరత్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ..... విద్యార్థి తల్లిదండ్రుల కలలు సహకారం చేయడానికి, విద్యార్థి జీవితాల్లో వెలుగు నింపేదే విద్య అని, విద్యార్థి కళ వెలికి తీయడమే ఈ తక్షిల 4వ వార్షికోత్సవం గొప్పతనం అని కరస్పాండెంట్ శరత్ కుమార్ తెలిపారు. జ్ఞానం ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసశీ చదువుతోనే సాధ్యమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు మహోన్నతమైన వృత్తిలో చేరడానికి మా ఉపాధ్యాయ బృందం టెక్నాలజీ తో కూడిన విద్యను విద్యార్థులకు అందించడానికి అంకితభావంతో శ్రమిస్తున్నామని తెలిపారు. విద్యతోపాటు సమాజంలో జరుగుతున్న టువంటి మంచి, చెడులను వివరించడమే కాకుండా విద్యార్థులకు తల్లిదండ్రులు కలలుక న్న లక్ష్యం వైపు మళ్ళించడమే ఉ పాధ్యాయుల లక్ష్యమని తెలిపారు. విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతిని వెలిగించేది విద్యనేనని, విద్యాతోనే తరగని సంపద వస్తుందని తెలిపారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఒక శిల్పిలా పని పనిచేస్తామని తెలిపారు. విద్యార్థులని పోటీ ప్రపంచంలో అన్ని రంగాల్లో ఎదిగే విధంగా కృషి చేస్తామన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, సమాజంలో ఎలా ఎదగాలి అన్న అంశంపై విద్యార్థులకు ఎప్పటికప్పుడు మెళకువలతో కూడిన విద్యను అందిస్తామన్నారు. అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయ వృత్తిని లాభార్జన కోసం కాకుండా విద్యార్థుల జీవితాలను మెరుగుపరచడానికే అంకితంచేసే విధంగ కృషి చేస్తామన్నారు. విద్యార్థులకు ఉ త్తమమైన బోధన అందితే సమాజంలో నిజమైన మార్పు జరుగుతుందన్నారు. విద్యార్థులకు నైపుణ్యాలు మాత్రమే కాకుండా విలువలు, నైతికత, సమాజశీపట్ల బాధ్యతను నేర్పించడంలోమా ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యం అన్నారు.చిన్ననాటి నుండి విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను నేర్పితే మన సమాజం గొప్ప మార్పును చూస్తుందన్నారు. ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో




అత్యంత కీలకం అని నేనెప్పుడూ ఆ వదాన్ని మర్చిపోమన్నారు. విద్యార్థులు గెలుపు, ఓటములలో సమానంగా ఎలా నిలబడాలో నేర్పుతామన్నారు. పాఠాలు పుస్తకాల పరిధిని మాత్రమే కాకుండా జీవిత పాఠాలు విద్యార్థులకు నేర్పుతమన్నారు. విద్యలో మాత్రమే కాకుండా, వ్యక్తిత్వంలోనూ మార్పు తీసుకురావడమే నిజమైన లక్ష్యం, సంకల్పం పెట్టుకున్నామన్నారు. విద్యార్థులు ఎదుగుదలకు చదివే భవిష్యత్తు అనితెలిపారు. పిల్లల ప్రతిభను అర్థం చేసుకొని, వారి ఆసక్తులను ప్రోత్సహిచు టకు, విద్యార్థులు విజయశీసాధించుటకోసం జీవితంలో పయోగపడుతుందన్నారు. విద్యా వ్యవస్థ లోతైన అభ్యాసాన్ని, సృజనాత్మకతను, దృఢమైన విలువలను గూర్చి శిక్షణ ఇస్తామన్నారు. పిల్లల మీద నిజమైన శ్రద్ధ చూపించి, వారి వ్యక్తిత్వాన్ని మంచి మార్గంలో నడిపిస్తామన్నారు. పిల్లల భవిష్యత్తు నిర్మాణంలో ఒక శిల్పిలా పని చేస్తామన్నారు. పిల్లలు చదువుల్లో మాత్రమే కాకుండా, నైతికతలోనూ ముందంజలో ఉండేలా చూస్తామన్నారు. జ్ఞానం ఆత్మవిశ్వాసం, వ్యక్తిత్వ వికాసం ప్రతి విద్యార్థిలో ఉండేలా చేయడమే నిజమైన తమ లక్ష్యం అన్నారు. పిల్లలకు పాఠాలు మాత్రమే కాదు, పాఠాల పైన అసక్తి పెంచడం మావంతు అన్నారు. పిల్లలను స్ఫూర్తి నింపే వ్యక్తిగా ఉంటామన్నారు. వారిలో భవిష్యత్తు ఆశలు నింపుతామన్నారు. 4వ వార్షికోత్సవంలో విద్యార్థుల జానపద కళనృత్యలు, పాటలు, యాక్టింగ్,విద్యాలయంలో ఫోటో గ్యాలరీలు, విద్యార్థులు ప్రదర్శించిన, నృత్యల ఫోటో కటౌట్స్, జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో విద్యార్థుల ప్రతిభకు అవార్డు వచ్చిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు, అవార్డులు అందుకున్న కటౌంటులు విద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేశారు. తీరొక్క రంగులతో జెండాలతో ముస్తాబయింది. పాఠశాల ప్రధాన రహదారికి ఇటు, అటు చెట్లకు రంగురంగుల లైట్లతో మెళ క్కు మంటోశీది.సాయంత్రం 5గంటలకు వార్షికోత్సవంవార్షికోత్సవం ప్రారంభమవుతుంది.ఈ కార్యక్రమనికి ఈ తక్షిల ప్రిన్సిపాల్ ఆవిక, కరస్పాండెంట్ శరత్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సుమ, ఉపాధ్యాయులు పిటి శ్రీనాథ్, అంజని తదితర ఉపాధ్యాయ బృందం, విద్యార్తులు, విద్యార్థి తల్లి దండ్రులు గౌరవ అతిథులు పాల్గొంటారు.

## వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమం

**రాయికోడ్ మార్చి 08 (ప్రజా జ్యోతి):** మండలంలోని తెలంగాణ




మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీలో మూడవ విడత వార్డ్ మెంబర్స్ శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని గ్రామపంచాయతీల వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.శిక్షణ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి, గ్రామపంచాయతి బాధ్యతలు, ప్రభుత్వ పథకాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. వార్డ్ సభ్యులు తమ గ్రామాల అభివృద్ధికి చురుకుగా పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది మరియు వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయంలో డీఎస్పీ పూజలు



**జహీరాబాద్, మార్చ్ 08(ప్రజా జ్యోతి న్యూస్):**
సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం కుప్పానగర్ గ్రామంలోని గ్రామదేవత శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా ఆదివారం జహీరాబాద్ డీఎస్పీ సైదా ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మ వారికి కుంకుమార్చన చేసి, ఒడి బియ్యం సమర్పించి, మహా మంగళహారతి నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డీఎస్పీ సైదాను పూలమాలలు, శాలువాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో మునిపల్లి శివన్న పంతులు, యాదయ్య, గైబన్న, శివన్న తదితరులు పాల్గొన్నారు.

## వివిధ వివాహ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే మాణిక్ రావు



**జహీరాబాద్, మార్చ్ 08(ప్రజా జ్యోతి న్యూస్):**
పట్టణంలో ఓ న్యాల్కల్ మండల పరిధిలో జరిగిన వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ఝరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, ఝరసంఘం మాజి మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్, న్యాల్కల్ మండల పార్టీ అధ్యక్షులు నరసింహ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన సర్పంచ్ లు, మాజి సర్పంచ్ లు, మాజి ఎంపీటీసీ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కల సాకారం

- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు భరోసా
- మొగడంపల్లి మండలం జాడిమాల్కాపూర్ లో నూతనంగా నిర్మించిన
- ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా??సిద్ధం ఉజ్వల్‌రెడ్డి



జహీరాబాద్, మార్చి 8(ప్రజా జ్యోతి న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షపాతి అని,పేదల సంక్షేమమే ధ్యేయంగా అడుగులు వేస్తుందని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ సిద్ధం ఉజ్వల్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మొగడంపల్లి మండలం జాడిమాల్కాపూర్ గ్రామంలో పెద్దగొల్ల మల్లేశం నూతనంగా నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉజ్వల్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నారని కొనియాడారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడమే కాంగ్రెస్ లక్ష్యమన్నారు. ఆనాడు, ఈనాడు పేదల పక్షాన నిలబడే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉజ్వల్‌రెడ్డి కి లబ్ధిదారుడు మల్లేశం,వారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ మల్లికార్జున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, అశ్విన్ పాటిల్, గ్రామ నాయకులు ముకుందరెడ్డి, రాజిరెడ్డి, పులేందర్‌రెడ్డి, శరణప్ప, శ్రీనివాస్ రెడ్డిలతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై.. 'మృత్యు' మలుపు

- 'రంబుల్ స్ట్రిప్స్' వేయాలని ప్రయాణికులు డిమాండ్





నర్సాపూర్ (ప్రజాజ్యోతి): రహదారిపై ఉన్న ఆ మలుపు.. మృత్యువుకు ఆహ్వానం పలుకుతోంది. జాతీయ రహదారి 765డి పై చిన్న చింతకుంట గ్రామ జంక్షన్ వద్ద పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఊరి లోపలికి వెళ్లే ప్రధాన రహదారి, జాతీయ రహదారి కలిసే చోట ఎటువంటి వేగ నియంత్రణ చర్యలు లేకపోవడం శాపంగా మారింది. నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గంలో వాహనాలు వేగంగా దూసుకుపోతుంటాయి. మలుపు వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. సాధారణంగా ఇలాంటి జంక్షన్ల వద్ద 'రంబుల్ స్ట్రిప్స్' వేయడం ద్వారా వాహనాల వేగాన్ని తగ్గించవచ్చు. కానీ ఇక్కడ కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో ప్రమాదాలు పొంచి ఉన్నాయి. "అధికారులు ప్రాణనష్టం జరిగే వరకు వేచి చూస్తారా?" అని స్థానికులు నిలదీస్తున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని చిన్న చింతకుంట గ్రామస్తులు, ప్రయాణికులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ మైనారిటీ సీనియర్ నేత ఎండీ షబ్బీర్ మృతి

- సంతాపం ప్రకటించిన పలువురు నాయకులు



కల్హే ర్. 8.మార్చి. ప్రజా జ్యోతి: సంగారెడ్డి జిల్లాలోని కల్హేర్ మండలానికి చెందిన కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మొహమ్మద్ షబ్బీర్ (80) ఆదివారం తెల్లవారుజామున గుండెపోటుతో తుదిశ్వాస విడిచారు. అనారోగ్యంతో హైదరాబాద్లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు రావడంతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.. పాత తరానికి చెందిన శివరావు శెట్కార్. నుండి నేటి నూతన తరానికి చెందిన సురేష్ షెట్కర్ దివంగత నేత పీకిష్టారెడ్డి. నేటి ఎమ్మెల్యే. పి.సంజీవ్ రెడ్డి మరియు విజయ్ పాల్ రెడ్డి. భూపాల్ రెడ్డి తదితర నాయకులతో మంచి సంబంధాలు కలిగి ఉండి మంచి పేరు ప్రఖ్యాతులు ఘటించిన నాయకుడు కోల్పోయామని అభిప్రాయపడ్డారు..గత ఐదు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో చురుగ్గా ఉంటూ సేవలందించిన షబ్బీర్ మృతి పట్ల పలువురు నేతలు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ముస్లిం సాంప్రదాయ ప్రకారం ఒకటిన్నర నమాజ్ తర్వాత మృతుడు షబ్బీర్లని స్మశానవాడిగా తీసుకెళ్లి ఖననం చేయడం జరిగింది. మృతునిశవ యాత్రలో దాదాపు మండల మంది పాల్గొన్నారు.

# రైతు ఆదాయం రెట్టింపు చెయ్యాలనేదే ప్రధాని మోడీ లక్ష్యం

- రైతులను సేంద్రియ వ్యవసాయం వైపు ప్రోత్సహిస్తున్న కేవీకే
- దళారీ వ్యవస్థ నిర్మూలనకు 7 వేల కోట్లతో 10వేల ఎఫ్‌పిఓలు- కేంద్ర మంత్రి బండి సంజయ్






కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 8: సేంద్రియ వ్యవసాయం వైపు రైతులను ప్రోత్సహించడంలో కృషి విజ్ఞాన కేంద్రం కీలక పాత్ర పోషిస్తోందని కేంద్ర హోం వ్యవహారాల సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి గ్రామంలోని కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్, రైతు వసతి గృహంలను ఆదివారం మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి ప్రారంభించారు.ముందుగా మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జీవ నియంత్రణ ప్రయోగశాలను పరిశీలించారు. అనంతరం ఫుడ్ ప్రాసెసింగ్ ల్యాబ్‌ను ప్రారంభించి అక్కడి పరికరాల పనితీరు, రైతులకు అందిస్తున్న సేవల గురించి శాస్త్రవేత్తలను అడిగి తెలుసుకున్నారు. కేవీకేలో సేంద్రియ విధానంలో సాగు చేస్తున్న పంటలు, వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శనలను పరిశీలించి మొక్క నాటారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి సాధించేందుకు సేంద్రియ వ్యవసాయం ఉపయోగపడుతుందని తెలిపారు. రైతులకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించడంలో కృషి విజ్ఞాన కేంద్రాలు ముఖ్యపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. రైతు కూలీల కొరతను తగ్గించేందుకు డ్రోన్ సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. రైతుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం కిసాన్ సమ్మాన్ నిధి, కిసాన్ క్రెడిట్ కార్డు వంటి పథకాలను అమలు చేస్తోందన్నారు.ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ మెదక్ జిల్లా మెతుకు సీమగా పేరుగాంచిందని, సేంద్రియ వ్యవసాయం ద్వారా ఆరోగ్యకరమైన ఆహారం ఉత్పత్తి చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో డీఏఆర్ఈ కార్యదర్శి డాక్టర్ మంగీలాల్ జాట్, అదనపు కలెక్టర్ నగేష్, జిల్లా వ్యవసాయ అధికారి దేవ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి స్వప్న, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.






# ప్రజాసేవలో శుభకార్యాలలో జిఎంఆర్ టీం ముందు ఉండాలి

విదేశాల నుండి గుబ్బపు మచ్చేందర్ ఆదేశాలు



నారాయణఖేడ్ మర్చ్ 8 (ప్రజా జ్యోతి): ప్రజాసేవలో శుభకార్యాలలో జిఎంఆర్ టీం ముందు ఉండాలని విదేశాల నుండి గుబ్బపు మచ్చేందర్ ఆదేశాలు జారీ చేశారని గుబ్బపు మచ్చెందర్ టీం సభ్యులు పేర్కొన్నారు. నిజాంపేట్ మండలం ఖానాపూర్ బి గ్రామానికి చెందిన నమిల్ల భూమయ్య కుమారుడు దేవేందర్ వివాహ వేడుకలకు జి యం ఆర్ టీం సభ్యులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అర్జు నాయక్, నారాయణఖేడ్ మున్సిపల్ నాయకులు శ్రీకాంత్, నాయకులు సాయిలు,అభి పవర్,హన్మండ్లు,పవన్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కాలం లో పుచ్చకాయ తప్పక తినాల్సిందే

### చర్మం నుంచి గుండె వరకు అద్భుత ప్రయోజనాలు







**కల్హే ర్. 8.మార్చి. ప్రజా జ్యోతిః**
సంగారెడ్డి జిల్లా లోని పుచ్చకాయ.. చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు ఎంతో ఇష్టమైన పండు. ఇది వేసవిలో అత్యంత ప్రసిద్ధమైన పండు, దీనిలో 92% నీరు ఉంటుంది. కాబట్టి డీహైడ్రేషన్‌ను తగ్గిస్తుంది. అలాగే తక్కువ కేలరీలు (100 గ్రాములకు సుమారు 30 కేలరీలు మాత్రమే) ఉండటం వల్ల బరువు తగ్గాలనుకునేవారికి చాలా మంచిది. ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుండడంతో ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. పుచ్చపండులో బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంటున్నారు నిపుణులు. ఇక్కడ ప్రధాన ఆరోగ్య ప్రయోజనాలు చూద్దాం. **శరీరాన్ని హైడ్రేట్ చేస్తుంది:** వేసవిలో ఎక్కువగా చెమట ద్వారా నీరు కోల్పోతాం. పుచ్చకాయలో 92% నీరు ం పొటాషియం ఉండటం వల్ల శరీరంలో ఎలక్ట్రోలైట్ బ్యాలెన్స్‌ను కాపాడుతుంది. దాహం తీర్చడమే కాకుండా డీహైడ్రేషన్‌ను నివారిస్తుంది. **గుండె ఆరోగ్యానికి:** పుచ్చకాయలో లైకోపీన్ (లైకాపీనే ) చాలా ఎక్కువగా ఉంటుంది (టమాటో కంటే ఎక్కువ!). ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేసి రక్తపోటును తగ్గిస్తుంది, ఆర్టరీలను ఆరోగ్యంగా ఉంచుతుంది, గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. **రోగనిరోధక శక్తి:** విటమిన్ జ, విటమిన్ చా (బీటా కెరోటిన్ రూపంలో) పుష్కలంగా ఉంటాయి. ఇవి ఇమ్యూనిటీని బలోపేతం చేస్తాయి, చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బరువు తగ్గడంలోతక్కువ కేలరీలు ం ఎక్కువ నీరు ం ఫైబర్ ఉండటం వల్ల ఎక్కువసేపు కడుపు నిండిన భావన ఇస్తుంది. బరువు తగ్గే డైట్‌లో గొప్ప స్నాక్. **కండరాల నొప్పులు, ఎక్సర్‌సైజ్ రికవరీకి మేలు:** సిట్రులిన్ (సిత్రుల్లిన్ ) అనే అమినో యాసిడ్ ఉండటం వల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుంది, కండరాల నొప్పి తగ్గుతుంది, వ్యాయామం తర్వాత రికవరీ వేగవంతమవుతుంది. కళ్లు, చర్మ ఆరోగ్యానికివిటమిన్ లభిస్తుంది. సంగారెడ్డి జిల్లాలోని పలు మండల కేంద్రాలలో పుచ్చకాయ సాగు నిర్వహిస్తున్నారు ఉదాహరణకు మనోహర్ నగలిగిద్దాం. కంగ్టి. కల్హే ర్ . పొరుగు రాష్ట్రాలైన కర్ణాటక మహారాష్ట్ర. రైతులకు అక్కడి ప్రభుత్వం సబ్సిడీల ద్వారా పుచ్చకాయల పంట పండించడానికి సహకరిస్తుంది మన రాష్ట్రంలోని వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాఖ వారు వ్యవసాయ రైతులకు తగ్గిన శిక్ష నుంచి పుచ్చకాయలు పండించడానికి తగ్గిన సూచనలు సరాలు ఇచ్చి అలాగే రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో వ్యవసాయ రైతులకు సహకరిస్తే మంచి దిగుబడులు ఆదాయంతో యువ రైతులు ముందుకు వస్తారని రైతులు ఆశిస్తున్నారు.

## ఫిల్లింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత స్కానింగ్ చెకప్




**జహీరాబాద్, మార్చ్ 8(ప్రజా జ్యోతి న్యూస్):**
పట్టణ పురపాలక సంఘ పరిధిలో గల డాక్టర్ ఆర్.ఎల్.ఆర్ జూనియర్ కళాశాలలో ఆదివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వ హించారు. ఫిల్లింగ్ గ్రోత్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో స్టార్ హాస్పిటల్, బ్లేజెన్ బయోకేర్ ప్రయివేట్ లిమిటెడ్ ఎండి సంతోషం కుమార్ వారి సహకారంతో సంయుక్తంగా నిర్వ హించిన ఈ కార్యక్రమంలో మహిళలకు కాన్సర్ కు సంబంచిన్న ఉచిత చెకప్ లు, స్కానింగ్ చేశారు. అనంతరం మహిళలకు క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి మహిళలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 1500 వందల మంది మహిళలకు ఉచితంగా కాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరాన్ని వైద్యులు వివరించారు. కాన్సర్‌ను ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నివారించవచ్చని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణ కోసం ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. రాబోయే ఏడాది అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు ప్రతి జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అదే విధంగా పాఠశాలలు, కళాశాలల్లో 9 సంవత్సరాల వయస్సు గల ఆడపిల్లలకు కాన్సర్ స్క్రీనింగ్ హెచ్‌పీవీ వ్యాక్సిన్ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో. ఫిల్లింగ్ గ్రోత్ ఫౌండర్ పైలట్ బాబీ అజ్మీరా. ముఖ్య అతిథులు రేష్మా కౌర్ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



## విలువిద్యలో జాతీయ స్థాయికి ఎంపికైన జేశ్విన్ రెడ్డి

**మెదక్( ప్రజాజ్యోతి) మార్చి 08 :**
హైదరాబాద్‌లోని ఏకలవ్య స్పోర్ట్స్ హబ్‌లో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఆర్చరీ పోటీల్లో జేశ్విన్ రెడ్డి ప్రతిభ చాటుకున్నారు. అండర్--10 విభాగంలో అద్భుత ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. జెశ్విన్ రెడ్డి మెదక్ సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి కుమారుడు. చిన్న




వయస్సులోనే విలువిద్య క్రీడలో ప్రతిభ కనబరుస్తూ రాష్ట్ర స్థాయిలో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపిక కావడం గర్వకారణంగా నిలిచారు. ఈ నెల 27వ తేదీ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో నిర్వహించనున్న జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల్లో ఆయన పాల్గొననున్నారు. జాతీయ స్థాయిలో కూడా జెశ్విన్ రెడ్డి మంచి ప్రతిభ కనబరచాలని క్రీడా ప్రముఖులు, పోలీసు అధికారులు అభినందనలు తెలిపారు.

## వైభవంగా వార్షికోత్సవం


### - భక్తిశ్రద్ధలతో గణపతి రుద్ర, హోమాలు
### -ఆకట్టుకున్న సత్యం- శివం- సుందరం భజన మండలి
### -వేలాదిగా పాల్గొన్న భక్తులు
### - ప్రవచించిన శివాచార్య మహా స్వామి

ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్:
సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోని 6వ వార్డు శ్రీ కృష్ణా నగర్



కాలనీలో గల శ్రీ పంచముఖి వీర హనుమాన్ మందిరం ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఉత్సవాలను ఆదివారం ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఉదయం 8 గంటలకు పెద్ద సంఖ్యలో మహిళలచే కలశముల ఊరేగింపు, అనంతరం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం పంచముఖి వీర హనుమాన్ కి విశేష పంచామృత సహిత విశేష అభిషేకాలు, ఆలయ ప్రాంగణంలో అలరించిన ప్రత్యేక మండపంలో ప్రధాన దేవత ఆహ్వానము, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, నవగ్రహ మన్యూసూక్త రుద్రహోమాలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరిగాయి. మధ్యాహ్నం 12 గంటలకు మహా పూర్ణాహుతి, మహా ప్రసాద వితరణ జరిగింది. ఉత్సవాల్లో వేలాదిమంది భక్తులు పాల్గొన్నారు. ఆరవ వార్డు కౌన్సిలర్ నాగుల మానెమ్మ – రాములు దంపతులు వారి కుటుంబ సభ్యులు నాగుల విజయకుమార్ నరేష్ నిహారిక తదితరులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కుమారుడు బీఆర్‌ఎస్ రాష్ట్ర నేత చింత సాయినాథ్,12 వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత, 7వ వార్డు కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డిలు ఉత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌన్సిలర్ పాతదొడ్డి అనిత విష్ణువర్ధన్ రెడ్డి ఉత్సవాలకు హాజరైన వేలాదిమంది భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. **ప్రవచించిన శివాచార్య మహాస్వామి...** ఉత్సవాల్లో శ్రీ శ్రీ శివాచార్య మహాస్వామి హీరేమట్ ధనసిరి పీఠాధిపతి భక్తులను ఉద్దేశించి ప్రవచించారు. శివా చారి మహాస్వామి ప్రవచనం తో ఆధ్యాత్మిక ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో శోభిల్లింది. రాత్రి సత్యం శివం సుందరం భజన మండలి నిర్వహించిన భజన కార్యక్రమం, చిన్నారులచే భరతనాట్యం, సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**కౌల్చారం (ప్రజాజ్యోతి ) మార్చి 08 :**
మండల కేంద్రం కౌల్చారంలో వెంకటేశ్వర గార్డెన్లో కౌల్చారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ చౌరి గారి మంజుల రాములు దంపతుల కూతురు శృతి కి ఉమేష్ సాయితో ఆదివారం జరిగిన వివాహానికి నర్సాపూర్ శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి హాజరై వదూ వరులను ఆశీర్వదించారు. ఆమె వెంట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు గౌరీ శంకర్ యువత అధ్యక్షుడు సంతోష్ కుమార్,మాజీ జడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్, నాయకులు రాజా గౌడ్, మురళి గౌడ్, శ్రీనివాస్ రెడ్డి ,రాజు ,మాజీ ఎంపీటీసీ ప్రవీణ్ , వీరారెడ్డి ,కొరంపల్లి గోపి ,ధనరాజ్ ,సురేష్ గౌడ్ ,వై కృష్ణ ,భాస్కర్, తదితరులు ఉన్నారు.



# తునికి నల్ల పోచమ్మ ఆలయం చుట్టూ ఘనంగా బండ్ల ఊరేగింపు



**కౌడిపల్లి ప్రజా జ్యోతి మార్చి 8:** డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువతుల నృత్యాలు, యువకుల కేరింతలు పెద్దల భజన కీర్తనలు కోడిపుంజులను బలిస్తాం కోరికలు తీర్చమ్మ ,మేక పొట్టేలను ఇస్తాం మన్నించమ్మ అంటూ నల్ల పోచమ్మ అమ్మవారికి జై అంటూ తునికి అమ్మవారి నామస్మరణతో మారు మోగింది ఆదివారం జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా బండ్ల ఊరేగింపు నేత్ర పర్వంగా కొనసాగింది. ఉత్సవాల్లో పాల్గొన్న ,,నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజీరెడ్డి **జాతర ఉత్సవాలను నర్సాపూర్ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి** హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో రంగారావు పూజారులు శివప్ప రాజేష్ ,విగ్నేష్ ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు . ఆలయ నిర్వాహకులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన తునికి జాతర మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది బండ్ల ఊరేగింపు కార్యక్రమం వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్లబండ్లను దూరాన్ని బట్టి ఆలయ కమిటీ సీరియల్ నిర్వహిస్తారు .భక్తులు బండ్ల ప్రదర్శనలో పోటీపడుతూ రంగుల రవికలు, అద్దాల చీరలు, కొబ్బరి మట్టలు, కాగితపు పువ్వులు, గంధపు పూల హారాలతో అందంగా ముస్తాబు చేసిన బండ్లను ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయం చుట్టూ బ్యాండు ,డప్పు చప్పుళ్ళ, శివసత్తుల పూనకలు,యువకుల నృత్యాలు చేస్తూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు వివిధ జిల్లాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి వీటిని తిలకించిన ఆనంద పునీతులు అవుతారు. **అమ్మవారికి ప్రత్యేక అలంకరణ** జాతర ఉత్సవాలు పురస్కరించుకొని ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ పూజారులు శివప్ప, రాజేష్,విగ్నేశ్ లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తమ కోరికలు ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ముడుపులు కట్టారు అలాగే గండ దీపం తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో వెలిసిన వివిధ దుకాణాలలో మహిళలు చిన్నారులు యువకులు, యువతులు వస్తువులు కొనుగోలు చేస్తూ రంగులరాట్నాలు, పుష్పక విమానాలు ,వివిధ చదరంగపు ఆటలను ఆడి సెలవు తీరుతారు. **భక్తుల సౌకర్యం కోసం సకల సౌకర్యాలు ఏర్పాటు:**ఆలయ ఈవో రంగా రావు .ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సిబ్బంది భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సై అమర్ నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు, ఆలయ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉపసర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల ,భారీగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.



# పారిశ్రామిక ప్రాంతాల్లో జోరుగా మద్యం విక్రయాలు

**- బెల్ట్ షాపులపై నెలవారి మామూలే వసూళ్లే అంటున్న ప్రజలు**

**మనోహరాబాద్, మార్చ్ 08, ( ప్రజా జ్యోతి ):** మెదక్ జిల్లా కొందరు సంబంధిత అధికారులు బెల్ట్ షాపుల వద్ద మామూలు తీసుకుంటూ బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తున్నారని బెల్టుషాపులునిర్వహించేనిర్వాహకులుఆరోపిస్తున్నారు.మనోహరా బాద్ మండలంలోని కల్లాకల్, ముప్పిరెడ్డిపల్లి, కూచారం, కొండాపూర్, పారిశ్రామిక వాడల్లో జోరుగా అక్రమంగా మద్యం దందాలు నిర్వహించడంతో కార్మికులు మద్యంకు బానిసలై పరిశ్రమలో పనిచేస్తూ ప్రమాదాల గురవుతున్నారు. ఇలా అధికారులు చూస్తూ బెల్ట్ షాపులపై పట్టించుకోకపోవడం సూచన ఏమని పలువురు ఆరోపిస్తున్నారు. ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడంతోనే ఇలాంటి వ్యవహారాలు జరుగుతున్నాయని బెల్ట్ షాపు దందాల జోరుగా కొనసాగుతున్నాయని కార్మికులు మద్యంకు బానిసలై పరిశ్రమలలో గురవుతున్న ప్రభుత్వం వివరిస్తుంది. కింది స్థాయి నుంచి పై స్థాయి అధికారుల వరకు మామూలు మత్తులో చూగుతున్నారని పలు గ్రామాల బెల్ట్ షాప్ నిర్వాహకులు ఆరోపిస్తున్న ఎక్సైజ్ అధికారులు ఏ ఒక్కరోజు తనిఖీలు చేసిన దాఖలా లేవని పలువురు విమర్శిస్తున్నారు.



**మనోహరాబాద్ ఎస్సై వివరణ:** బెల్ట్ షాపులపై మాకు ఫిర్యాదు చేస్తే చర్యలు చేపడతామని ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు. పారిశ్రామిక ప్రాంతాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్న మా దృష్టికి ఇప్పటివరకు రాకపోవడంతో ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేస్తే వారి ఆదేశాల మేరకు దాడులు నిర్వహిస్తామని మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ తెలిపారు.

# 50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ ప్రాజెక్ట్ ఎక్కడ

**- రంగు రంగుల బ్రోచర్లతో ప్రజలకు మోసం చేస్తున్న 'లోటస్ ప్రాజెక్ట్'పై ఆరోపణలు**





**నారాయణఖేడ్ మర్చ్ 8( ప్రజా జ్యోత):** నారాయణఖేడ్ పరిసర ప్రాంతాల్లో "50 ఎకరాల గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్ ప్రాజెక్ట్" పేరుతో ప్రచారం చేస్తున్న లోటస్ ప్రాజెక్ట్ యాజమాన్యంపై తీవ్రమైన ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రంగురంగుల బ్రోచర్లు, సోషల్ మీడియా ప్రకటనలతో ఆకట్టుకునేలా ప్రచారం చేస్తూ, వాస్తవానికి అక్కడ కనీస మౌలిక సదుపాయాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆకర్షణీయ హామీలు -- భూమిపై వాస్తవం వేరు ప్రచారంలో భాగంగా కేవలం రూ.18 లక్షలకే 1210 గజాల ప్లాట్‌తో పాటు 1బి.హెచ్.కె ఫార్మ్ హౌస్, మహగని చెట్లు,పండ్ల తోటలు,పూల మొక్కలు,రిసార్ట్, వీకెండ్ హౌస్, స్విమ్మింగ్ పూల్, సీసీ కెమెరాలు,ఫెన్సింగ్ తదితర సౌకర్యాలు అందిస్తామని చెబుతున్నారు. అంతేకాక సేంద్రీయ వ్యవసాయం చేసి లాభాలు పంచుతామని, ప్రభుత్వం నుంచి వచ్చే పెట్టుబడి సాయం, రైతు భీమా ప్రయోజనాలు కూడా పొందవచ్చని ప్రచారం చేస్తున్నారు.అయితే,ప్రాజెక్ట్ స్థలాన్ని పరిశీలించిన వారు మాత్రం అక్కడ రాళ్లు,రప్పలతో నిండిన గుట్టల భూమి తప్ప మరేమీ లేదని చెబుతున్నారు. జేసీబీలతో కొంతమేర సమాంతరంగా చేసి, బోరు వేసి పంటలు పండిస్తున్నట్టు చూపుతున్నారనే విమర్శలు ఉన్నాయి. **రహదారి సౌకర్యం కూడా సందేహాస్పదం** :నారాయణఖేడ్ మండలంలోని అబ్బెందా గ్రామం, వాసర్ సమీపంలో గౌడ్ గామ వద్ద ఉన్న భూమికి సక్రమ రహదారి సౌకర్యం లేదని చెబుతున్నారు. ప్రారంభంలోనే పెద్ద వాగు ఉండటంతో, చిన్న వర్షం పడినా రాకపోకలు నిలిచిపోతాయని స్థానికులు పేర్కొంటున్నారు. కొండపై ఉన్న గులకరాళ్ల భూమిని గుంటల చొప్పున లక్షల్లో విక్రయించడం ఆశ్చర్యంగా ఉందని అభిప్రాయపడుతున్నారు. **గుంటల రిజిస్ట్రేషన్‌పై సందేహాలు** :గుంటల చొప్పున భూముల రిజిస్ట్రేషన్‌పై ఇటీవల కఠిన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ, తహసీల్దార్ కార్యాలయాల్లో గుంటల చొప్పున రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇది ఎలా సాధ్యమవుతోందనే ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. **హైదరాబాద్ పెట్టుబడిదారులు లక్ష్యంగా** :సోషల్ మీడియా ప్రచారంతో హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, వ్యాపారులు ఆకర్షితులవుతున్నారని తెలుస్తోంది. "గుంట రూ.2 లక్షలు" అనే ఆఫర్లతో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. నారాయణఖేడ్ నుంచి హైదరాబాద్ వరకు ఆటోలపై పోస్టర్లు అంటించి ప్రచారం నిర్వహిస్తున్నట్లు సమాచారం.**ప్రభుత్వ జోక్యం కోరుతున్న ప్రజలు:**ఇటువంటి ప్రాజెక్టుల వల్ల భూముల కొనుగోలు విషయంలో ప్రజల్లో అనుమానాలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. సంబంధిత అధికారులు పూర్తి స్థాయి విచారణ చేపట్టి,నిజానిజాలు వెల్లడించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలు తేలితే కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# స్త్రీలే ఈ సృష్టికి మూలం గౌరవిద్దాం వాళ్ల అభివృద్ధి దేశ అభివృద్ధి ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు

**- ప్రిన్సిపాల్ అవిక వైస్ ప్రిన్సిపాల్ సుమ**



**నారాయణఖేడ్ మార్చి 8 (ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలంలోని ఈ తక్షిల లో ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈ తక్షిల విద్యాలయం ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఆవిక, సుమ ఈ సందర్భంగా మాట్లాడుతూ..... స్త్రీలే ఈ సృష్టికి మూలం అని స్త్రీలను గౌరవిద్దాం సమాజంలో ఎదగనిద్దామని తెలిపారు. స్త్రీలు చదువుతోనే అన్ని రంగాల్లో సగభాగాన అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఇల్లాలు చదువు ఇంటికి వెలుగు నిస్తాయి అని తెలిపారు.మహిళ లు భారతదేశ చరితను తిరగరాసిన ఒక ఝాన్సీ లక్ష్మీబాయ్, రాణి చెన్నమ్మ లాగ ఎదగాలన్నారు.మహిళ లు ప్రపంచానికి సేవా మార్గాన్ని చాటిన మథర్ థెరిస్సా, బాలికల చదువుకు బాటలు వేసిన వా సావిత్రిబాయ్ పూల్ లాగ ఎదగాలన్నారు.మహిళ దేశ ప్రథమ పౌరిరాలిగా పేరు గాంచిన ప్రతిభాపాటిల్, నేటి ద్రౌపది మూర్ము లాగ ఎదగాలన్నారు. దేశ పగ్గాలు చేపట్టి ఇందిరాగాంధీ చూసి మహిళ లోకం గర్విస్తుంది అన్నారు. అంతరిక్షానికేగి ధృవతార గా నిలిచిన కల్పనామనకు మార్గదర్శి అన్నారు. గుడ్డి లాంథరు వెలుగుల్ విద్యను అభ్యసించి ఐఏఎస్ అయిన సురభి' గౌతం ఆదర్శం తీసుకోవాలన్నారు. మహిళలు భారత చరితకు, ఘనతకు, భవితకు ఆశాజ్యోతిరా నిలిచిన మహోన్నత హోదాకు ఎదిగిన వాళ్లను ఆదర్శం పట్టుదలతో చదివి బాలికల చదువుకు ప్రోత్సహించి ప్రతి స్త్రీ చదివే విధంగా ప్రోత్సహించే బాధ్యత టీచర్ల మంత ముందుకుటీచర్ల మంత ముందు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈతక్షిలా ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భాశయ క్యాన్సర్ నివారణలో హ్యూమన్ పాపిలోమా వైరస్ సద్వినియోగించుకోండి

**సబ్ కలెక్టర్ ఉమారతి ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి**





**నారాయణఖేడ్ మార్చి 8 (ప్రజా జ్యోతి):**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో ఆదివారం హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమ హారతి ప్రారంభించారు.గర్భాశయ క్యాన్సర్ నివారణలో భాగంగా ఈ హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్ పి వి) వ్యాక్సిన్ ఎంతో ఉపయోగపడుతుందని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.**అనంతరం స్వయాన ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి బాలికలకు వ్యాక్సినేషన్ ఇవ్వడం జరిగిందన్నారు.**ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,హెచ్ పి వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్‌ను 90% వరకు నివారించగలదని, మహిళల ఆరోగ్య రక్షణకు ఇది అత్యంత కీలకమని అన్నారు. 14 ఏళ్లు పైబడిన బాలికలు మరియు యువతులు ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మహిళల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ ఈ ఉచిత వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తోందని వివరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు,సిబ్బంది మరియు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో ఘనంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం

**-అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు సన్మానం - స్వచ్ఛతపై అవగాహన**



**తూప్రాన్ ప్రజాజ్యోతి మార్చ్ 08:**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో 391వ వారంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని డంపింగ్ యార్డ్ వద్ద సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని సీసీ రోడ్డుకు ఇరువైపులా పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి, పరిసరాలను చీపుర్లతో ఊడ్చి శుభ్రపరిచారు.ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా మూడవ రోజు కార్యక్రమంలో గ్రామంలో తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా నిర్వహించే విధానం పై మహిళా సంఘాలకు సర్పంచ్ ఆంజనేయులు గౌడ్ పాలకవర్గ సభ్యులతో కలిసి అవగాహన కల్పించారు. అనంతరంఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామంలోని మహిళా సమాఖ్య సభ్యులను సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వామి, వార్డు సభ్యులు పిట్ల వేణు, జిన్న కృష్ణ, మన్నె తిరుపతి, సరిత పరమేష్ గౌడ్, రేఖ నాగరాజ్ గౌడ్, మాధవి స్వామి, మాజీ సర్పంచ్ నరసింహులు, ఫీల్డ్ అసిస్టెంట్, మేకిన్ యువత, పంచాయతీ సిబ్బంది మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేగం కాదు-ప్రాణం ముఖ్యం

**- తల్లిదండ్రులారాపిల్లలపై ప్రేమ చూపించాలి, కానీ ప్రాణాలకు ప్రమాదం కలిగించే స్వేచ్ఛ కాదు-బైక్ ఇవ్వడం గొప్ప విషయం కాదు**

**బాధ్యత నేర్పించడం గొప్ప విషయం**

**-భారతదేశ చట్టాల ప్రకారం 18 సంవత్సరాలు పూర్తికాని వారు వాహనం నడపడం నేరం**


**-అయితే ఎందుకు ఇంకా తల్లిదండ్రులు ప్రేమ పేరుతో, అజాగ్రత్తతో పిల్లల చేతుల్లో బైక్‌లు పెడుతున్నారు.**





**వెల్దుర్తి (ప్రజాజ్యోతి) మార్చి 08:**వెల్దుర్తి పట్టణంలో ఓవర్ స్పీడ్‌గా దూసుకెళ్లిన బైకుల కారణంగా ఒక యువతి ఆసుపత్రి పాలయింది. మరొక అమాయక ప్రాణాన్ని బలి తీసుకుంది.కానీ ప్రశ్న మాత్రం అదే ఇంకెన్ని ప్రాణాలు పోయాక కట్టడి? గ్రామ రోడ్లు స్టంట్‌ల కోసం కావు,అక్కడ పిల్లలు, వృద్ధులు, సాధారణ ప్రజలు నడుస్తున్నారు.ఓవర్ స్పీడ్‌గా దూసుకెళ్లి హీరోలా ఫీల్ అయ్యే వారు,ఒక్క క్షణంలో విలన్‌లా మారిపోతున్నారు.గ్రామాల రోడ్లు రేసింగ్ ట్రాక్‌లు కావు.ఒక్క నిమిషం త్వరపడటానికి ఓవర్ స్పీడ్ చేస్తే, జీవితాంతం పశ్చాత్తాపం మిగులుతుంది.వెల్దుర్తి ప్రజలు స్పష్టంగా చెప్పే మాట ఒకటే, అదే ప్రాణం పోయిన తర్వాత సానుభూతి చెప్పడం సులభం.కానీ ముందే కట్టడి చేయడం ధైర్యం.నిర్లక్ష్యం ఎవరిదైనా క్షమించరాదు.ఓవర్ స్పీడ్ చేసే వాహనదారుడు బాధ్యుడు..కంట్రోల్ చేయని అధికారులు బాధ్యులు...నియమాలు పట్టించుకోని సమాజం కూడా బాధ్యత వహించాలి...ప్రతి ఒక్కరూ తమ బాధ్యత గుర్తిస్తేనే ఇలాంటి విషాదాలు ఆగుతాయి.పోలీసు అధికారులు రోడ్లపై నిరంతర తనిఖీలు చేపట్టాలని,స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ పెంచాలి,ఓవర్ స్పీడ్ వెళ్లే వారికి భారీ జరిమానాలు, లైసెన్స్ సస్పెన్షన్ విధించాలిని,పాఠశాలలు, కాలేజీల వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలి. శిక్ష కఠినంగా ఉంటేనే నియమాలు పాటిస్తారు.గ్రామ ప్రజలు అధికారులపై, మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై చర్యలు తీసుకోవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది కేవలం ఒక కుటుంబం సమస్య కాదు, సమాజ భద్రతకు సంబంధించిన విషయం.ఒక ప్రాణం పోయిన తర్వాత చట్టాలు కఠినం చేస్తే ప్రయోజనం ఏమిటి ముందే కట్టడి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మున్సిపల్ వైస్ చైర్మన్



**కొల్చారం (ప్రజాజ్యోతి) మార్చి 08 :**

జిల్లా కేంద్రం మెదక్ పట్టణం లోని వినాయక గార్డెన్లో కొల్చారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతల గారి జ్యోతి కృష్ణ దంపతుల కూతురు తో ఆదివారం జరుగగా వివాహానికి మెదక్ మున్సిపల్ వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్ హాజరై వదూ వరులను ఆశీర్వదించారు. వివాహ వేడుకలలో పాత్రికేయులు రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్, చింతల రమేష్, శ్రీనివాస్, గిరి, శివ కుమార్ గౌడ్,దుర్గయ్య నాయకులు రాజా గౌడ్, వై కృష్ణ ,కొరంపల్లి గోపి ,సురేష్ గౌడ్ ,సంతోష్ తదితరులు ఉన్నారు.

# పంజా విసిరిన సైబర్ ముఠా

**- సైబర్ నేరగాళ్ల వలలో కౌన్సిలర్ భర్త**

**- అకౌంట్ నుండి రూ.7 లక్షల 79 వేలు మాయం**

**-కసు నమోదు చేసిన పోలీసులు**

**సంగారెడ్డి ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్:** సైబర్ నేరగాల వలలో



సంగారెడ్డి సదాశివపేట పట్టణంలోని 14వ వార్డు కౌన్సిలర్ ఉలిగడ్డల ఉమారాణి భర్త ఉలిగడ్డల నాగన్న చిక్కుకున్నారు. శనివారం రాత్రి 8 గంటల సమయంలో నాగన్న బ్యాంక్ అకౌంట్ నుండి రూపాయలు 789,000 మాయం అయ్యాయి. మూడు విడతల్లో డబ్బు విత్డ్రా జరిగింది. తాను ఎలాంటి లావాదేవీలు జరపలేదని, ఎవరికి ఓటీపీలు చెప్పలేదని అయినా ఏకకాలంలో పెద్ద మొత్తంలో డబ్బులు విత్ డ్రా అయ్యాయని నాగన్న తీవ్ర మనోవేదనకు గురయ్యారు. ఈ మేరకు నాగన్న సదాశివపేట పోలీసులకు ఫిర్యాదు అందించారు ఫిర్యాదు అందుకున్న సిఐ వెంకటేష్ ఐటి యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

# మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

**- మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి**

**- బాల వికాస ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**




**మరిపెడ,మార్చి8(ప్రజా జ్యోతి):** ప్రస్తుత పోటీ ప్రపంచంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని మున్సిపల్ చైర్ పర్సన్ వీసారపు ప్రగతి శ్రీపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం ఆమె మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో బాల వికాస సంస్థ సెంటర్ మేనేజర్ గంధసిరి ఉపేంద్ర ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించి బాలవికాస కార్యాలయం,బస్టాండ్, గెస్ట్ హౌస్ వద్ద మానవహారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణిస్తే సమాజ అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మహిళలకు అన్నింటిలో సమాన హక్కులు,స్త్రీ అంటే వంటింటికే పరిమితం కాదని,స్త్రీ అంటే ఓ శక్తి అని,ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అని అన్నారు. మహిళలను అందరూ గౌరవించాలని,మహిళా అభివృద్ధితోనే కుటుంబాలు బాగుపడుతాయని చెప్పారు.చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని, అందుకే మగ పిల్లలు,ఆడ పిల్లలు అనే తేడా చూపకుండా పిల్లలు అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లులు కృషి చేయాలన్నారు.ప్రస్తుత సమాజంలో మహిళలు తమకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. ఒడిదుడుకులు ఎదురైనా వెనుకంజ వేయకుండా తాము ఎంచుకున్న లక్ష్యం దిశగా అడుగులు వేయాలని,సమాజంలో ఉన్నత స్థానంలో నిలిచినపుడే మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. మనం చేసే పని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని,సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు.వాటిని సద్వినియోగపరుచుకుని ఆర్థికంగా,సామాజికంగా అభివృద్ధి చెందేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ప్రగతి శీపాల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలోసహ కోఆర్డినేటర్ జుజ్జూరి ఉపేంద్ర,గుగులోత్ కవిత, గ్రూప్ లీడర్లు కే.వరలక్ష్మి, కే. సమ్మక్క,జి.నీల,గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు కుంటలు అంబారెడ్డి చెరువును ఆక్రమించుకున్న కావేరి ఫ్యాక్టరీ

**- ఇష్టారాజ్యంగా చెరువు ఎఫ్ టి ఎల్ బఫ్ఫజోన్లలో మలినాల డంపులు**

**- చుట్టూ ఉన్న పొలాలలో ఫ్యాక్టరీ బూడిదతో పంటలు నష్టం**

**- పరిశీలించిన శంకరంపేట్ తాసిల్దార్ మాలతి హైకోర్టుకు అప్పల్ చేస్తాం**

**- మాయమైన గుంటలపై ఇరిగేషన్ డిపార్ట్మెంట్తో విచారణ**

**- కాలుష్య కంట్రోల్ బోర్డ్ కూడా ఫిర్యాదు తరంతరం కోర్టుకు పంపిస్తాం తాసిల్దార్ మాలతి**



**ప్రజా జ్యోతి రామయంపేట్ మార్చి 9:** శంకరంపేట మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో 20 సంవత్సరాల క్రితం నిర్మించిన కావేరి స్టీల్ ఫ్యాక్టరీ స్థానిక ప్రజాప్రతినిధులతో అధికారులతో కుమ్మక్కై ప్రభుత్వ భూములను ఏకంగా రికార్డులో ఉన్న మూడు కుంటలు ఫ్యాక్టరీలో కలుపుకున్నట్టు స్థానికులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా అంబ రెడ్డి చెరువులో సగభాగం కడీలు పాతి ఇదంతా ఫ్యాక్టరీలోకే వస్తాదని చెప్పడం విడ్డూరం చెరువులోని ఎఫ్టిఎల్ ప్రాంతాల్లో టన్నులకొలది ఫ్యాక్టరీ మలినాలను డంపు చేసి చుట్టూ పక్కల ప్రాంతాలను మరియు పంటలకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారని స్థానిక రైతుల ఫిర్యాదు మేరకు శంకరంపేట తహసిల్దార్ మాలతి గత వారం రోజుల క్రితం విచారించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు కుంటలు ఫ్యాక్టరీలో కలిసిపోయినట్లు స్థానికులు తెల్పారని ఆమె అన్నారు అంతేకాకుండా అంబరెడ్డి చెరువులో ఎఫ్ టి ఎల్ బఫ్ఫా జోన్లలో టన్నుల కొలది ఫ్యాక్టరీ మల్లినాలను డబ్బు చేసినట్లు ధ్రువీకరించడం జరిగిందన్నారు. దీనిని ఖాళీ చేయించడంతోపాటు ఫ్యాక్టరీ చెరువు ప్రాంతాన్ని వాడుకోవడం పట్ల హైకోర్టుకు అప్లై చేయనున్నట్లు ఆమె తెలిపారు అలాగే ఫ్యాక్టరీలో కలుపుకున్న మూడు కుంటలు భూములపై కూడా ఇరిగేషన్ కా అధికారులతో దర్యాప్తు చేయించి దానిపై కూడా కోర్టుకు వెళ్లనున్నట్టుఆమె తెలిపారు. కాలుష్య నియంత్రణ సంఘానికి చుట్టుపక్కల పొలాలపై పడుతున్న ఫ్యాక్టరీ మలినాలతో పంటలు ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని దీనిపై కూడా చర్యలు తీసుకొని కోర్టుకు పంపనట్లు తెలిపారు,,



# రిపబ్లిక్ కం పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా న్యాయవాది అలిగే జీవన్




**కల్హే ర్. 8.మార్చి. ప్రజా జ్యోతి:** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గానికి చెందిన ప్రముఖ న్యాయవాది ను రిపబ్లికన్ పార్టీ అఫ్ ఇండియా–ఆర్. పి. ఐ.రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా అలిగే జీవన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.రాష్ట్ర పార్టీ కార్యాలయం తార్నాకలో జరిగిన సమావేశంలో రాష్ట్ర ఇన్చార్జ్ మేజర్ చంద్రకాంత్, రాష్ట్ర అధ్యక్షుడు ప్రొ. డా. గాలి వినోద్ కుమార్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ.. అలిగే జీవన్ సామాజిక న్యాయం కోసం. ఊరు వాడ చిన్న గ్రామంలో పెద్ద గ్రామం తేడా లేకుండా భిన్నత్వంలో ఏకత్వం ప్రతి ఒక్కరికి సామాజిక న్యాయం కొరకు పోరాడే వ్యక్తి ఇలాంటి కష్టం వచ్చినాపాటి కార్యకర్తలకు గాని ప్రజలకు గాని నేనున్నానని ముందుకు వచ్చే నాయకుడని.అనేక పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రముఖ న్యాయవాది అలాగే జీవన్ మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రతి వారికి రాత్రి పగలు తేడా లేకుండా ఎలాంటి భేద భావం లేకుండా ప్రత్యేక సహాయ సహకారాలు అందించగలరని ప్రతి ఒక్కరికి సామాజిక సేవ చేయడానికి నేను ముందు ఉంటానని తెలిపారు.

# తొర్రూరులో నేటి నుండి 14వ జాతీయస్థాయి నాటిక పోటీలు

**ఐదు రోజులపాటు ప్రేక్షకులను అలరించనున్న నాటక సమాజాలు**



**తొర్రూరు, మార్చి 8 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు డివిజన్ కేంద్రంలోని చైతన్య కళా సమాఖ్య వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా, అత్యంత ఘనంగా, ఆనవాయితీగా నిర్వహించబడే జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ఈ సంవత్సరం కూడా ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు 14వ జాతీయస్థాయి తెలుగు ఆహ్వానిత నాటిక పోటీలు ఈనెల 9, 10, 11, 12, 13 తేదీలలో ఐదు రోజులపాటు అంగరంగ వైభవంగా చైతన్య కళావేదిక, గరుగు బావి, తొర్రూరు వద్ద నిర్వహించనున్నారు.ఈ పోటీలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆదివారం సంస్థ అధ్యక్షులు మన్నూరు ఉమ అధ్యక్షతన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అసోసియేట్ అధ్యక్షులు మంగళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి సుంకరనేని పినాకపాణి, కోశాధికారి గడల శ్రీనివాస్ ,సంస్థ ప్రతినిధులు లేగల వెంకటరెడ్డి, బుదారపు శ్రీనివాస్, మాచర్ల వెంకన్న,ఇమ్మడి రాంబాబు,పెరుమాండ్ల రవి గౌడ్,రామగిరి భాస్కరాచారీ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని పలు ప్రాంతాల నుంచి విచ్చేసి తమ ప్రతిభను ప్రదర్శించనున్న కళాకారులకు హృదయపూర్వక స్వాగతం పలికారు.